
# ఇదేనా న్యాయం?

మాదిరెడ్డి సులోచన




శ్రీవారు కాలేజీ నుంచి వసూ ఉత్తరాలు తెచ్చారు నాకొచ్చే ఉత్తరాలన్నీ ఆయన కేరాఫ్‌కే వస్తాయి. ఆయనకు భోజనం పెట్టి గబగబ ఉత్తరాలు తీశాను. ఒకటి మా(ర్రం) (ఫమ్ సరిత' అని ఉంది. యెవరబ్బా ఈ సరిత!.... నా స్టూడెంటు ఒక అమ్మాయి ఉండేది. ఉత్తరం విప్పాను. నా ఊహ నిజమయింది. నా విద్యార్థినే. నేను ఉత్తరం చదివాను.

డియర్ మేడమ్!

సరితను మరిచిపోలేదనుకుంటాను. మీ విద్యార్థినిని. అందరూ మిమ్మల్ని నేను ఇష్టపడతానని హేళనచేయటం ఇప్పటికీ మరిచిపోను. 'క్రాంతిగారు స్త్రీ అయింది గాని పురుషుడయితే సరిత ప్రేమించి పెళ్ళి చేసుకునేది.' అనే వారు. అదంతా ఓ మధురమయినస్మృతిగామిగిలిపోయింది. మా నాన్నగారు విజయవాడ వెళ్ళాక మీరు రెండుత్తరాలు వ్రాశారు. ఆ తరువాత నేను వ్రాసినా జవాబు వ్రాయలేదు. ఒకసారి మేం హైదరాబాద్ వచ్చినప్పుడు మీ విషయము వాకబు చేస్తే మీరు ఉద్యోగరీత్యా ఆఫ్రికా దేశాలలో ఉంటున్నారని తెలిసింది. నేను, బికాం.పాసయ్యాను. నాన్నగారు మీరుండే తాలూకా హెడ్‌క్వార్టర్‌కి మున్సిఫ్ మేజిస్ట్రేట్‌గా వస్తున్నారు మొన్ననే వసుధ కలిసి మీ అడ్రసు ఇచ్చింది. ఇన్నాళ్ళకు మనము కలుసుకోబోత[illegible]మని సంతోషంగా ఉంది..."

"నేను వెళ్ళాక చదువుకో డియర్, కాస్త నా బియాలజీ పుస్తకం వెతికి పెట్టు" శ్రీవారు పిలిచారు. అప్పటికే ఆయన భోజనము చేసి. మళ్ళీ కాలేజీకి వెళ్ళటానికి బూట్లు వేసుకుంటున్నారు.

"ఓ.... సారీ...." పుస్తకం వెతికి ఇచ్చాను.

"యెవరు వ్రాశారు?"

"నా స్టూడెంటు." అన్నాను. బడిలో జరిగే ప్రతి ఫంక్షన్‌లో మా ఇద్దరి చేయి ఉండేది. ఆ రోజులే వేరు.

"వాళ్ళ నాన్నకు ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయిందట..." అన్నాను.

"పాపం!... అతనికీ ఊరి సంగతి తెలియదేమో...." అని గడియారం చూసుకుని ఆయన వెళ్ళిపోయారు. నిజంగా తాలూకా హెడ్ క్వార్టర్స్ అన్నీ అలాగే ఉంటాయో, మరి అది ఒక్కటే అలా ఉందో నాకు తెలియదుగాని, రాజాయితి పరులకు మనుగడ దుర్భరమవుతుంది. ఎం ఎల్. ఏ. గారి మేనల్లుడు లాయరు. అతని అహంకారము చెప్పనలవికాదు. గవర్నమెంటు ఉద్యోగులంతా తన క్రింది తొత్తులనుకుంటాడు వారిని చేరవేసి, రాత్రింబవళ్ళు పేకాడుతారు. వారి జట్టులో చేరని వాడిపై అనవసరమయిన రిపోర్టులు వ్రాసి. నానా ఇబ్బందులు పెడతారు. రోజుకు ఒకరింట్లో పార్టీ.

డాక్టరు రోగులను చూడడు గాని లాయర్‌గారి దర్శనము చేసుకుంటాడు. లాయర్‌గారి పేరు నీలకంఠమట. అతని కంటబడిన ఆడవారిని వదలడని పతీతి. హైస్కూల్. జూనియర్ కాలేజీ ఉంది. మేం ఆఫ్రికా నుండి తిరిగి వచ్చాక, రెండు సంవత్సరాలు ఆఫీసుల చుట్టూ తిప్పించుకుని. ఆయనను ప్రిన్సిపాల్‌గా తాలూకా హెడ్ క్వార్టరుకు పంపారు. నాకు మాత్రం ఓ శుభ ముహూర్తాన వియ్ రిగ్రెట్ టు ఇన్‌ఫార్మ్! యువర్ రిక్వెస్ట్ ఫర్ రీజాయిన్ ద డ్యూటి ఈజ్ రిజెక్టెడ్!" అన్నారు. సరే, ఆఫ్రికాలో ఉద్యోగం చేసి. టీచింగ్ కెపాసిటీ పోగొట్టుకున్నానేమో అనుకుని, మావా

రితో తాలూకా "ఎక్స్" అనుకొండి వచ్చాను. ఏ ఆఫీసరు వచ్చినా నీలకంఠముగారి దర్శనము చేసుకోవాలట. అక్కడే పేచీ ప్రారంభమయింది. జూనియర్ కాలేజిలో ఉన్న కొందరు స్టాఫ్ మెంబర్స్ నీలకంఠముగారి పేకాట క్లబ్బులో మెంబర్స్. వాళ్ళిషము వచ్చినంత సేపుంటారు. ఇషమయితే కాలేజికి వస్తారు, లేకపోతే లేదు. ఈయన నిలదీస్తే విర్లక్ష్యంగా జవాబు చెప్పారు.

"ప్రభుత్వముచే జీతాలకు మేం చెబుతున్న చదువు చాలు సార్...." అని వెళ్ళిపోయారు.

"నీలకంఠము అండచూచుకునే ఇలా ప్రవరిస్తారు సార్. వీరొక్కరే కాదు. సబిన్‌స్పెక్టర్, ఇంజనీరు, డాక్టరు. ప్రభుత్వ ఉద్యోగులంతా అక్కడే ఉంటారు" మరొక లెక్చరర్ చెప్పాడు. ఈయన కుతకుతలాడిపోతున్నారు. డ్యూటీ ఈజ్ డివోషన్ అని సోకాల్డ్ ఆఫీసుల్లో కూడా కచ్చితంగా పని చేయటం అలవాటయింది. ఇడి కాలేజి పరిస్థితి చూసే గట్టున పడ్డ చేపలా గిల గిలాడుతుంది మనసు సాఫ్‌కు మంచిగా నచ్చ చెప్పారు. రిపోర్ట్ చేస్తానని బెదిరించారు. ఉహూ లాభంలేకపోయింది.

"ఈ ప్రిన్సిపాల్‌గాడికి పిచ్చిరా."

"బయటి దేశాలకు వెళ్ళి వచ్చిన ప్రతి వెధవ ఓ పోజు వేసాడు."

"వీడికి ఎం.ఎల్.ఏ గారి మేనల్లునితడాఖా తెలియదులా ఉంది". ఇలాంటి వ్యాఖ్యానాలు విన్నప్పుడు ఆయన బాధపడేవారు ఇక బండ బూతులు తిటేవారు. ఒక రోజు నీలకంఠంగారు మా ఇంటికి వచ్చి గౌరవంగా బెదిరించారు. ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుండగానే, రంగారావుగారు మేజిస్ట్రేట్ ట్రాన్స్‌ఫర్ అయ్యాడని విన్నాం. ఆయన స్థలంలో సరిత తండ్రి చలపతి వస్తున్నారంటె నాకు జాలేసింది. ఆ చలపతిగారు కూడా వీరి గుంపులో చేరే మనిషి కాదు. ఇప్పుడేమన్నా మారితే మారాడేమో తెలియదు.

ఆదివారం ఉదయమే చలపతి కుటుంబం దిగారు. సరిత యెదిగింది. అంగాలు మారి. చీరలు కడుతుంది కాని ఆ చిలిపితనము. ఉత్సాహం అలాగే ఉన్నాయి.

"మేడమ్ యెన్నాళ్ళకు....' సంతోషంగా చూసింది. ఆ పూట మా ఇంట్లో భోజనాలు. తరువాత వెళ్ళిపోయారు. ఓరోజు సాయంత్రము వాకింగ్‌కు వెళ్ళి చలపతిగారింటికి వెళ్ళాం. నీలకంఠం ప్రభృతులు బయటికి వస్తున్నారు. మమ్మల్ని చూసి ఓ విషపునవ్వు నవ్వాడు.

నాపై ఓ కన్ను వేసే ఉంచాడు యెక్కడ ఈయన పొరపాటు దొరుకుతుందో అక్కడ నలిపివేద్దాం, రిపోర్ట్ చేద్దాం అని చూస్తున్నాడు. ఈయన చాలా జాగ్రత్తగానే ఉన్నారు. మేం వెళ్ళగనే చలపతిగారు గోల పెట్టారు.

"ఇతను లాయర్ అయినందుకు మనము కేసులు పెండింగ్‌లో ఉంచాలా? అసలు నన్ను శాసించటానికి ఇతనెవడట? నేను గాంబింగ్ గ్యాంగ్‌కు జుల్మానా వేసే ఇతని సొమ్మేం పోయిందట."

"మిమీద కూడా అధికారం చూపు



ఉచితం !! **ముత్యాల సరాలు** FREE !!

# ర క్ష కు డు

ఉత్తర వర్జీనీయా. ప్రాంతముల్లోని ఒక అరణ్యములో. కొంతమంది భూములను కొలిచె ఉద్యోగస్తులు వారి మధ్యాహ్నపు. భోజనమునకు కూర్చున్నారు. ఉన్నట్లుండి గుండెలదిరినట్లు హృదయాన్ని చీల్చినట్లు. ఒక స్త్రీ యొక్క ఆర్తనాదం వినవచ్చింది. ఆ కేకలు విరవకుండ వినబడుతూ ఉంటే. భోంచేస్తున్న ఆ ఉద్యోగస్తులు తింటున్న భోజనమును విడిచిపెట్టి. ఆ కారడవిలో వేస్తున్న స్త్రీ యొక్క దుర్భర వేదనకు కారణమేమిటో. కనుగొందామని బయలుదేరారు. అక్కడ ఒక స్త్రీ నిలబడి వెర్రిగా కేకలు వేస్తూ ఉంది. ఎత్తైన కొండలనుండి. వడివడిగా ప్రవహిస్తూ గలగలమని నురుగులు గ్రక్కుతూ బండల మధ్యనుండి. సుళ్ళు తిరుగుతూ సాగిపోతున్న ఆ జలాశయంలో ఆ స్త్రీ యొక్క కుమారుడు పది సంవత్సరాల పశిబాలుడు కొట్టుకొని పోతున్నాడు. ఆ స్త్రీ వాడిని రక్షించుకొందామని తనూ నీళ్ళ వైపుకు పరుగెడుతుంటే "పిచ్చిదానా నీవు కూడా మునిగిపోగలవు. ఇంక అగు వెళ్ళకు అని ఆమెను కొంతమంది పట్టి ఆపుతున్నారు. "అయ్యలారా. మీరైన నన్ను విడిపించండి. నా బాబును నేను రక్షించు కొంటానని ఆమె మరీ బిగ్గరగా కేకలు వేస్తూ ఉంది. వెళ్ళిన వారిలో పద్దెనిమిది సంవత్సరాల యువకుడు తనపై చొక్కాని తీసివేసి సుళ్ళురిగిపోతున్న నీళ్ళల్లోకి మునకలు వేశాడు. అందరూ ఊపిరి బిగపట్టి చూస్తున్నారు. ఉ కలు వేస్తూ నురుగులు కక్కుతూ పైనుండి అతివేగంగా ప్రవహిస్తూ సుళ్ళు తిరిగిపోతున్న జలరాసులమధ్య. ఆయెవనస్తుడు పెనుగులాడుచు. ఎంతో గుండె ధైర్యముతో ఆ పశిభాలుడ్ని కాపాడవలెనని. విశ్వప్రయత్నం చేస్తున్నాడు. గాని రెండుసార్లు ప్రయత్నించిన. ఆ బాలుడు అతని చేతిక అందకుండా జారిపొయ్యాడు. చిట్టచివరికి ఆ యువకుని బలమైన చేతులు. ఆ బాలుని బలంగా పట్టుకున్నాయి గాని. ఇప్పుడు వారిద్దరు పడవలు కూడా వెళ్ళుటకు వెనకాడే కడు ప్రమాద స్థలములోనున్నారు. ప్రేక్షకులంతా ఒక్క క్షణం నిస్పృహతో భయందోళనలతో కలవరపడిపోయారు. క్షణంలో ఇద్దరూ మునిగిపోయినట్లే అనిపించింది. కొన్ని క్షణాల పిమ్మట ఆ యువకుడు సుడిగుండాల బారినుండి తప్పించుకొని, స్మృతితప్పినకూడ తల్లికి వానిని అప్పగించాడు. "దేవుడు నీకు ప్రతిఫలం తప్పకుండా అందచేస్తాడు నీకోసం గొప్ప కార్యములను చేస్తాడు. నా దీవెనలతోపాటు వేలాది వేలమంది దీవెనలతో వర్ధిల్లు నాయనా" అని ఆ తల్లి ఆ యువకుని దీవించింది. ఆ సంఘటన 1750 లో జరిగింది. ఆ యువకుడు అమెరికాదేశపు మొదటి ప్రెసిడెంట్ జార్జివాషింటన్ ఈ జీవిత సముద్రం. పాపపు గుండాలలో. నిరీక్షణ లేక అనేకమంది మునిగిపోతూ నిత్య నాశనమునకు తరలిపోవుచుండగ. వారి రక్షణార్థం క్రీస్తు తన ప్రాణాన్ని సమర్పించి మానవులను రక్షించాడు. పశ్చాత్తాపముతో హృదయ పరివర్తన చెందిన ఎంతటి ఘోరపాపినైన స్వర్గంలో ఆయన స్థలం సిద్ధపరచగలడు.

—చదలవాడ చంద్రమతీ దేవి

ఉ చి తం ఉ చి తం ఉ చి తం

మీకు బైబిల్‌కు సంబంధించిన ఉచితంగా లభించే అందమైన పుస్తకాలు కావాలంటే. ఒక పోస్టు కార్డు మీద మీ అడ్రసు స్పష్టంగావ్రాసి మాకు పంపండి. పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము.

Hope

ఎస్. జాన్ డేవిడ్,
నిరీక్షణ,
పోస్టుబాక్సు నెం. : 12,
చిలకలూరిపేట,
గుంటూరు జిల్లా (A. P.)
A. M. G.

**Gospel Message inserted by Mr. S. John David for A. M. G. Through Hope Advertising.**

తున్నారన్నమాట" ఈయన నిట్టూర్చారు. కాసేపు మాట్లాడి వచ్చేశాం. నాల్గు రోజులకు సరిత సంతోషంగా వచ్చింది.

"తోచక వద్దాను మేడమ్! సూపర్ బజార్లో నాకు జాబ్ వచ్చింది."

"కంగ్రాట్స్!" అన్నాను. సరిత, నేను కేరమ్స్ ఆడుకున్నాము. మా రెండు కుటుంబాలు దగ్గరయ్యాయి. చలపతి గారంటే హడల్ పుట్టింది అందరికి. నిజాయితీగల మనిషని పేరు సంపాదించాడు. నెలకు మూడు నాలుగు వేల అమ్మకమున్న సూపర్‌బజార్లో సరిత చేరాక ఇరవై రెండు వేలు దాటింది అమ్మకం. కొంతలో కొంత నయము అనుకున్నాము.

"ఈ ప్రిన్సిపాల్‌గాడంటే వాడి తాత, ఈ మేజిస్ట్రేట్‌గాడు. లంచము తీసుకోడు. పొగిడితే సంతోషించడు."

"గడ్డి కుప్పకాడి కుక్కలా ఉందే వీడి వ్యవహారము!" చలపతిగారి గురించి వినవస్తున్నాయి. చెట్టు క్రింద వెలసిన పేకాట క్లబ్బులు మాయం అయ్యాయి. అమాయకులపై చేసే అత్యాచారాలు తగ్గాయి. చలపతి లిస్ట్‌లో కేసు పెండింగ్ ఉండరాదు.

నీలకంఠం లాయరు కాబట్టి, అతనికి ఓరల్‌గా వార్నింగ్ ఇచ్చేశాడు. అతనింటి మీద కూడా ఎప్పుడయినా రెయిడింగ్ జరగవచ్చని, అతనికి పచ్చి వెలక్కాయ గొంతులో ఇరికినట్టుంది. ఈ జూదం అతనొక్కడే ఆడడు. అతని భార్య ఊళ్ళో కాస్త నాగరికులమనుకునే స్త్రీలనంతా చేరవేసి, రాత్రింబవళ్ళు ఆడుతుందట. ఆమె దెపుఖడూ విన్నింగ్ హాండేనట. ఆమె విద్యావంతురాలు కాదు. తన పేరు రాయవచ్చు అంటారు. ఏదయితేనేం ఆవిడ సంపాదిస్తుంది. నాలాంటి దాన్నయితే "చదువుకుని బరి తెగించి పోయారమ్మా" అనేవారు.

చలపతిగారి భార్య మహిళా మండలి అంటూ స్థాపించి మూలబడిన మిషన్లు తీయించి కుట్లునేర్పటం, కుట్టుత నేర్పటం, రకరకాల పత్రికలు స్వంత ఖర్చుతో తెప్పించటం. ఇల్లిల్లూ తిరిగి స్త్రీలను మహిళా మండలికి పిలిచేవారు. నన్ను కూడా రమ్మంటే వస్తానని అనేదాన్ని. కాని అసలు తీరిక దొరికేది చాలా తక్కువ. సీరియల్స్, అదీకాక పత్రికలవారు దీపావళి స్పెషల్స్ కొందరు వేస్తారు, సంక్రాంతి స్పెషల్స్ కొందరు వేస్తారు, ఉగాది సంచికలు కొందరు వేస్తారు. ఇవి కాక జన్మదిన సంచికలు, సావెనీర్లు అంటూ యెప్పుడూ బిజీగానే ఉంటాను.

"నీకంటే పనిలేదు. అమ్మాయికి కావల్సినంత పని ఉంది. ఆమె నెందుకీడు

స్టావ్?" చలపతిగారు అనేవారు.

నా మట్టుకు నాకు చిన్నప్పటినుంచి నవ్వుతూ, నవ్విస్తూ హాస్యం ఆడుకుంటూ సరదాగా గడపాలనే ఉంటుంది. అలాగే గడిపాను కూడాను. ఊరి స్త్రీలు ఒక విధమయిన కాంప్లెక్స్‌తో. తమను తాము ఓ చట్రంలో బిగించుకుని నవ్వితే చవకబారు అయిపోతామేమోనని ముఖాలు మాడ్చుకుని ఎదుటివారు మాట్లాడిన ప్రతి మాటలో తప్పులు వెతకాలని చూస్తారు. ఒక్కరోజంటే ఒక్కరోజు వెళ్ళాను. ఆ ఊరి సేటుగారి కోడలు పరిచయం చేశారు. నెల రోజుల క్రితమే కూతురు పుట్టిందని చెప్పారు. తలాడించి ఊర్కోరాదూ!

"కంగ్రాట్స్!" అన్నాను. అంతే ఆమె ఏడ్పు మొదలుపెట్టింది. ఆడపిల్ల పుడితే అభినందనలా అంటూ. తనను హేళన చేశానని బాధపడింది. నా తల తిరిగిపోయింది. ఇలాంటి స్త్రీలు కూడా ఉంటారా అని. ఆ తరువాత మరోసారి ఇంకో సంపన్నుల ఆడబడుచు మిసెస్ చలపతిగారితో వచ్చింది. ఆ అమ్మాయి ఒంటినిండా వేసుకొచ్చినవి గిల్ట్ నగలట. ఆ సంగతి నాకు తెలియదు

"దుద్దుల డిజైన్ బావుందండీ. ఎక్కడ చేయించారు?" అన్నాను.

"అవున్లెండి, మీకంటే కుర్చీలో కూర్చుని కథలు రాస్తే డబ్బు వస్తుంది చేయిస్తారు. మేమలా కాదు. కొని పెట్టుకుంటాం."

తెల్లబోయాను. తరువాత అసలు సంగతి చెప్పిందామె. ఇలాంటి యెదగని మనసులతో, తెలిసీ తెలియని మనుషులతో పరిచయం పెంచుకుని మనఃశ్శాంతి కరువు చేసుకోవటం ఇష్టంలేక ఇల్లు వదిలి బయటికి పోవటమే మానేశాను.

కాస్త ఊరి పరిస్థితులు చక్కబడ్డాయి అనుకున్నాము. ఒక రోజు ఉదయమే చలపతిగారు వచ్చారు. టీ త్రాగాక అసలు సంగతి చెప్పాడు. ఆ ఊరి ఒకరిద్దరు ఆఫీసర్లతో కలిసి తిరపతి వెళ్ళాలని ప్రణాళిక వేశారట. బ్రహ్మోత్సవాలు చూసే అదృష్టం మళ్ళీ మళ్ళీ కలుగదని చెప్పారు.

"మా కంతగా పట్టింపు లేదండీ. యెప్పుడయినా వెళ్ళి ప్రకృతి సౌందర్యం చూస్తాం." అన్నారు ఈయన.

"బస్సుకు వెడుతున్నారా?" అడిగాను.

"లేదమ్మా, జూనియర్ లాయర్ పరమశివము వాళ్ళ బంధువుల జీపు తెస్తానన్నాడు. పెట్రోలు ఖర్చు అందరమూ షేర్ చేసుకుంటాము." అన్నారు.

"లాయర్ పరమశివముగారి బంధువుల కేసు ఏదో జరుగుతున్నట్టుంది' శ్రీవారు అడిగారు.

"అవునండీ.... రాగానే తేలిపోతుంది" అని ఆయన వెళ్ళిపోయారు. నాల్గు అయిదు రోజులు గడిచాయి. జీపులో వెళ్ళినవారు ఇంతాలస్యం చేశారేమిటా అని ఓ సాయంత్రం వాళ్ళున్న క్వార్టర్ వైపు వెళ్ళాము. నౌకరు మొక్కలకు నీళ్ళు పోస్తున్నాడు. రాలేదని తెలుసుకుని వెనుతిరిగాము. పరమశివము మేనమామ కనిపించాడు. మేజిస్ట్రేట్‌గారికి జీపిచ్చాను కాబట్టి. కేసు గెలిచినట్టే అని చెప్పాడు.

"జీపు మీరు ఇవ్వకపోయినా న్యాయం మీ వైపుంటే గెలిచేవారే" అన్నారీయన.

"న్యాయాన్ని తూచుతారయ్యా పిచ్చి మారాజా! డబ్బో, దస్కమో కావాలిగాని."

నాకు వాళ్ళ మాటలు వింటుంటే చాలా బాధగా ఉంది. అంత నిక్కచ్చిగా ఉండే చలపతిరావుగారు జీపు యెందుకు తీసుకు వెళ్ళారో అర్థం కాలేదు. అతను ఏదో వాగి వెళ్ళిపోయాక. నాలు. అయిదు గజాలు నడిచామో లేదో జీపు చలపతిరావు, మరి కొందరి పెద్దలతో వచ్చింది. దారిలో జీపుకు రిపేర్ వచ్చిందట. చాలా ఖర్చయిందట. మొత్తం లెక్క చూస్తే విమానములో వెళ్ళి వస్తే చవకగా ఉండేది అన్నారు. కాసేపుండి వచ్చేశాము.

నాలు రోజులు గడిచాయి. కేసు పరమశివము మేనమామే గెలిచాడు. చలపతిరావుగారిపై రిపోర్ట్స్ వెళ్ళాయి. కేసు గెలిచినవారే తామేదో ఆయనకిచ్చి గెలిపించుకున్నామన్నట్టు మాట్లాడారు. అబద్ధం సాక్ష్యాలు. అన్యాయమయిన ఆరోపణలతో ఆయనపై లంచం తీసుకున్నారన్న నింద మోపి, రివర్ట్ చేయించారు.

"పెద్ద న్యాయస్థుడిగా పోజు పెట్టాడు. చిన్నదానికి పెద్ద శిక్ష."

"మా ఇళ్ళల్లో మేం పేకాడితే ఈయన తాతగారి సొమ్మేం పోయిందో!"

"ఏదో ప్రభుత్వము ప్రజలది, ప్రజలే ప్రభుత్వము వారని నాల్గు డబ్బులు తింటే కొంప మునిగినట్టు జుల్మానా కట్టించి, మూడు నెలలు జైలుకు పంపాడు" ఎక్సర్పంచి సంతోషం.

"ఆ పిల్ల సన్యాసి! ఏం మిడిసిపాటు, సూపర్ బజారు తన తాతది అయినట్టు. ఈ రోజుల్లో దందాలు చెయ్యంది బాగుపడ్డదెవరట!" ఈ విధంగా వినిపించాయి. మేము వెళ్ళాము. రివర్షన్ వచ్చిందని ఆయన బాధపడటంలేదు నిబ్బరంగానే ఉన్నారు.

"మీలాంటి వారికిదేం శిక్ష?" అన్నాను.


"తప్పు చిన్నదయినా పెద్దదయినా శిక్ష అనుభవించాలికదమ్మా! వాళ్ళ జీపు తీసుకు వెళ్ళినందుకు ఆ భగవంతుడు కోపగించాడు." అన్నారాయన.

భగవంతుడే ఉంటె ఇలాంటి అన్యాయాలు చూస్తాడా! మాటలు రానట్టుండిపోయాము.

ఇంతలో హడావుడిగా నీలకంఠము వచ్చాడు.

"సార్! మావాళ్ళు, లాయర్లంతా మీకు సెండాఫ్ పార్టీ అరేంజ్ చేశారు. సాయంత్రం రావాలి?" యెంతో ప్రేమగా పిలిచాడు.

"ఏమిటి నాకు సెండాఫా," ఫక్కున నవ్వాడు చలపతిగారు.



షేం భయంగా చూశాం మరి చలించిం దేమోనని.

"మిసర్ నీలకంఠం. నేను ఓడి పోయాను. మీరు గెలిచామని అనుకుంటే పొరపాటుపడారన్నమాటే. అన్యాయం అజేయమయి నిలువదు. ఎప్పటికీ మీ మామ ఎం. ఎల్. ఏ.గా ఉండరు. గొంతు వరకు విషం పెటుకుని, నాలుకకు తేనె పూసుకుని రావటం మీకే చాతనయింది ... ఐ సే గెటవుట్!" తర్జనితో బయటి తలుపు చూపాడు. నీలకంఠము పళ్ళు నూరుతూ మావంక కొర కొర చూశాడు. అతను వెళ్ళిపోయాడు. చలపతిగార్ని సాగనం పాము. బరువయిన హృదయముతో ఇల్లు చేరాం. ఒక్క సంవత్సరంలో యెన్నో మార్పులు తెచ్చారు. అలాంటి వారికిదా బహుమతి!

వారం తిరుగకుండానే గాలి మావారిపైకి మళ్ళింది. కాపీలు కొట్టండే పాసుకారు, కొట్టి తీరవల్సిందేనని అధ్యాపకుల పట్టు దల. అవి సాగనివ్వనని ఈయన పంతము. ఫలితంగా రెండవరోజు సమ్మె ప్రారంభ మయింది.

"పిన్సిపాల్-డౌన్, డౌన్!"

"ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు. పాత సారే కావాలి."

"ప్రిన్సిపాల్-వెళ్ళిపోవాలి...."

నినాదాలు చేస్తూ ఊరంతా తిరిగారు. రెండువైపులా రిపోర్ట్సు వెళ్ళాయి. అధి కారులు వచ్చారు. ఎంక్వయిరీ చేశారా గాని మరునాడు మా వారికే బుద్ధి చెప్పారు.

"ఏదో చూసీ చూడనట్లు పోవాలి. హైద్రాబాద్ పట్టణంలో పెద్ద పెద్ద కాలేజి లలో జరుగుతుంది కాపీ. నువ్వు ఒక్క డవు వద్దన్నంతమాత్రాన ఆగుతుందా!"

"సార్!" అతను చెప్పే హితవుకు ఈయన తెల్లబోయారు. అతను చిదంబ రంగా నవ్వాడు.

"నీలకంఠము స్నేహశీలి. కావలసిన వాడు. అతనితో విరోధం యెందుకు?" అతను వెళ్ళిపోయాడు.

ఇదేనా న్యాయం? లక్షలు, కోట్లు ఖర్చు పెట్టి ఒకొక్క సంస్థపై ఓ అధికారిని పెట్టారు. అధికారము దుర్వినియోగమవు తుందా, సద్వినియోగమవుతుందా అని చూసే బాధ్యత పైవారికి లేదా? ఒక్కొక్క అరాచకం వెనుక అధికారుల చెయ్యి ఉండి. ఈ అధికారం తొలగింపబడదా? సమయ మిచ్చి అధికారులు తనిఖీకి వెళ్ళి, క్రిందివా రిచ్చిన విందు లారగించి న్యాయం ఆలో చించగలరా! మాలాంటివారి ఆక్రందన యెవరికీ వినిపించదు. న్యాయానికి అన్యాయంగా బలియయిన చలపతు లెందరో!

మావారు మూడునెలలు సిక్ లీవ్ పెట్టారు.

"దీనివల్ల పరిష్కారం జరుగుతుందా?"

"జరగకపోవచ్చు. చట్టానికి విరుద్ధ మయిన పనిలో నా చేయి లేదన్న తృప్తి నాకు మిగులుతుంది" అన్నారు.

"మళ్ళీ పరీక్షలు రావా?"

"జీవితంలో వచ్చే మార్పులు చాలా అకస్మాత్తుగా వస్తాయి. నేను ఆశాజీవిని. క్రాంతి. ఎవరో మనుషుల్లో మహాను భావుడు వస్తాడేమో! మనలాంటివారికి చేయూత నిస్తాడేమో!"

యెంత అసంభవమయిన కల. ఆ మాట పైకి అనలేదు. లేచి వెళ్ళిపోయాను.

★

నవలా ప్రియదర్శిని
రెండవ విడత ఆరు నవలల్లో
ఐదవ నవల
"రాతి పువ్వు"
రచన
శ్రీ సి. ఎస్. రావు
2-7-76 సంచిక నుంచి
ప్రారంభం!

"లత" విసిరిన చెణుకులు చదివారా? ఇందిరాగాంధి అంతర్యం తెలుసా?
భాగ్యలక్ష్మి
స్త్రీల మాసపత్రిక
చదవండి —
వెల : రూపాయిన్నర
గర్భిణీ స్త్రీల జాగ్రత్తలు. వేసవి పానీయాలు తయారీ విధానాలు, అలంకరణ రహస్యాలు. స్త్రీలపై జంఘాల శాస్త్రి వ్యాఖ్యానం— బొమ్మ హేమాదేవి. నెల్లూరి వేదవతీదేవి. వింజ మూరి లక్ష్మి. సి. లక్ష్మి రచనలతో ఇంకా ఎన్నో... ఏజెంట్లులేని చోట్ల ఏజెంట్లు కావాలి.
భాగ్యలక్ష్మి, స్త్రీల మాసపత్రిక, విజయవాడ-2.

అపూర్వమైన పాప్యులారిటీ పోటీ
సహాయమునకు 70 (ట్రాన్సిస్టరు ప్రచారమునకు అమ్మకమునకు మాత్రమే మొత్తముగల సమూనా పోటీ జరుపబడుతున్నది.) మొదటిబహుమతి: (ఒకటి) ఒక వేయి నగదు ద్వితీయ బహుమతి : (ఒకటి) అయిదు వందలు నగదు: మూడవ బహుమతి (200) లేక ఆపైన యూషికా/టోయో హై-ఫి 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ఎసి/బ్యాటరీ ట్రాన్సిస్టరు దర రు. 270/-. పూర్తిగా జాగ్రత్తగా చదివి గడెన్సు కొరకు ఈకాపీ ఉంచుకోండి.

| | | | |
|---|---|---|---|
| 16 | 21 | 14 | 19 |
| 25 | 10 | 23 | 12 |
| 18 | 17 | 20 | 15 |
| 11 | 22 | 13 | 24 |

నిబంధనలు: 1. 11(పదకొండు)నుంచి 26 (ఇరువదిఆరు)వరకు గల అంకెలువాడి ఏవైపు కూడినా మొత్తం 74 (డెబ్బయి నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారివాడి ఖాళీ కాగితంపై వేసి పంపాలి. 2. మాసీల్డు సొల్యూషన్ తో సమానముగావున్న సొల్యూషన్ కు మొదటి బహుమతి. రెండవ బహుమతి పై మూడు అడ్డ గడులు కరక్టు అయినచో. 3. మూడవ బహుమతికి మా సొల్యూషన్ తో ఎక్కడైనా ఏ అంకె అయినా సరిపోవాలి. 4. ఒక ఎంట్రీదారు ఒక ఎంట్రీ మాత్రమేపంపాలి. 5. మూడవ బహుమతి గెలుపొందినవారు వస్తువుకుగాను. పోస్టేజీ, ప్యాకింగ్ మరియు సెట్ యొక్క సగం ధర చెల్లించాలి. 6. ఈపోటీకి ఎంట్రీ ఫీజు లేదు. మా సీల్డు సొల్యూషన్ లో సమానమైన ఎంట్రీలకు మాత్రమే మొదటి మరియు రెండవ బహు మతులు ప్రకటించబడును. అట్లు లేనిచో మొదటి రెండవ బహుమతులు ఇవ్వబడవు. 7. మూడవ బహుమతి విజేతలకు నగదు బహుమతిలేదు. 8. ఇది సాధారణ పోటీమాత్రమే. తప్పనిసరికాదు. 9. నేషనల్ మరియు ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. 10. ప్రమోటర్ల తీర్మానము న్యాయమైనది. 11. అన్ని వివాదనలు అలీఘర్ సివిల్ కోర్టులో పరిష్కరించబడును.
ఆఖరి క్లోజింగ్ తేదీ : 24-7-76 ఫలితం తేదీ : 26-7-76
ATLAS ENTERPRISES (AJS-74) P. B. 95, Aligarh.